**Date: 01.06.2007**
**Publication: Eenadu**
**Page No.: 09**
**Center: Hyderabad**
**Client Name: Hysea**

mutual
www.mutualpr.com



## చిన్న, మధ్యతరహా ఐటీ కంపెనీలకు

# హైసియా అండదండలు



హైసియా అవార్డును ముఖ్యమంత్రి నుంచి అందుకుంటున్న ఏడీపీ ఇండియా ఎండీ శక్తిసాగర్.

హైదరాబాద్ - న్యూస్‌టుడే

రాష్ట్రం నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న చిన్న, మధ్య తరహా (ఎస్ఎంఇ) ఐటీ కంపెనీలకు పూర్తిస్థాయిలో చేయూత నిచ్చేందుకు, ఈ దిశగా ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు హైసియా (హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్టర్స్) అసోసియేషన్ సన్నద్ధమవుతోంది. ఎస్‌టీపీఐ (సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా) స్కీము కింద లభించే రాయితీలను 2009 తర్వాత కూడా చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీలకు కొనసాగించాలని, రాష్ట్రంలోని ఈ తరగతి ఐటీ కంపెనీలకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు, అంతేగాకుండా మానవ వనరులు, సెక్యూరిటీ తదితర విషయాల్లో అండదండలు అందించే ప్రయత్నం చేస్తున్నట్లు హైసియా అధ్యక్షుడు అనిల్ జంపాల తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎంఇ ఐటీ కంపెనీలను దృష్టిలో పెట్టుకొని, ప్రత్యేకంగా ఎస్ఇజెడ్‌లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందని, ఇది ఐటీ పరిశ్రమకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. విజయవాడ, విశాఖపట్టణం వంటి ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీ కార్యకలాపాలను విస్తరించే ఉద్దేశంతో హైసియా ప్రత్యేకంగా కార్యకలాపాలు చేపట్టనుందని అనిల్ జంపాల అన్నారు.

**హైసియా అవార్డులు:** హైసియా 15 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల్లో ఐటీ కంపెనీలకు అవార్డులు ప్రకటించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి, సత్యం కంప్యూటర్ సర్వీసెస్ ఛైర్మన్ బి.రామలింగరాజు, హైసియా అధ్యక్షుడు అనిల్ జంపాల తదితరులు గురువారం సాయంత్రం ఇక్కడ జరిగిన వార్షికోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డులను ముఖ్యమంత్రి, ఆయా కంపెనీలకు ప్రదానం చేశారు.

## అవార్డులు అందుకున్న కంపెనీలు

1. ఉత్తమ ప్రారంభ ఐటీ కంపెనీ - తరాయ్ టెక్నాలజీస్ ప్రై.లిమిటెడ్.
2. ఉత్తమ ఆఫ్‌షోర్ ఓడీసీ (ఓవర్సీస్ డెవలప్‌మెంట్ సెంటర్) - యాక్సెంచర్
3. ఉత్తమ ఎస్ఎంఈ ఐటీ కంపెనీ - వాల్యూ ల్యాబ్స్
4. ఉత్తమ ఎంఎన్‌సీ ఐటీ కంపెనీ - కీన్ ఇండియా లిమిటెడ్
5. ఉత్తమ భారతీయ ఐటీఇఎస్ కంపెనీ - నిపుణ సర్వీసెస్ లిమిటెడ్
6. ఉత్తమ ఎంఎన్‌సీ ఐటీఇఎస్ కంపెనీ - బీఏ కంటిన్యూయామ్ సొల్యూషన్స్
7. ఉత్తమ సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ - ఎస్‌డీజీ సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ 'ఆమ్‌లాక్', జూస్టైక్ సిస్టమ్స్ ప్రొడక్ట్ 'ఇబిజ్ మెయిలర్'

ప్రత్యేక జ్యూరీ అవార్డు - మోటారోలా ఇండియా ప్రొడక్ట్స్ 'ఏ910 ఫోన్'

8. అత్యుత్తమ నాణ్యతా అవార్డు - ఇన్ఫర్, సీఎంఎం లెవల్ - 5
9. ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అవార్డు - ఏడీపీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఇన్ఫర్‌థింక్ ఇండియా, అవినియాన్ ఇండియా, కీన్ ఇండియా, ప్రోమంత్ర ఇండియా.
10. ఐటీ/ఐటీఈఎస్ రంగానికి అత్యుత్తమ సేవలు - శక్తిసాగర్, ఎండీ, ఏడీపీ ఇండియా